RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...





తెలుగు ప్రేక్షకుల్ని రజినీకాంత్‌లైట్ తీసుకుంటున్నాడా?


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, | మంగళవారం 6-2 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 135 | పేజీలు : 4 | వెల : 5-00


## నేడు ఒడిశాకు రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర



మణిపూర్,జర్నలిస్ట్ వార్త మణిపూర్ నుంచి ప్రారంభమైన భారత్ జోడో న్యాయ యాత్ర 24వ రోజు అంటే నేడు (మంగళ వారం) ఒడిశాలోకి ప్రవేశించనుంది. జనవరి 14న ఈశాన్య భారతం నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో రాహుల్ గాంధీ సహా పలువురు కాంగ్రెస్ నేతలు వివిధ రాష్ట్రాలలోని ప్రజలను కలుస్తున్నారు.జార?ండ్ యాత్ర పూర్తయ్యాక కాంగ్రెస్ ఇప్పుడు ఒడిశా వైపు వెళ్లనుంది. మంగళవారం సుందర్‌గఢ్ జిల్లా నుంచి రాహుల్ ఒడిశాలో అడుగుపెట్టనున్నారు. రాహుల్‌కు స్వాగతం పలికేందుకు ఒడిశా కాంగ్రెస్ నేతలు సన్నాహాలు చేశారు. సుందర్‌గఢ్ జిల్లాలోని పారిశ్రామిక పట్టణం బిరామిత్రపూర్‌లో ఒడిశా కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీకి స్వాగతం పలుకనున్నారు. రాహుల్ గాంధీ మంగళవారం మధ్యాహ్నం బిర్మిత్రాపూర్ చేరుకుంటారని ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శరత్ పట్నాయక్ తెలిపారు.

# ప్రాజెక్టుల పరాధీనంపై పోరుబాట

హైదరాబాద్, ఫిబ్రవరి 5జర్నలిస్ట్ వార్త : కృష్ణా ప్రాజెక్టులను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ)కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ భారీ ఉద్యమం చేపట్టబోతున్నది.



బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తొలిసారిగా తెలంగాణ భవన్‌కు వస్తున్న ఆయన, ప్రాజెక్టుల పరాధీనంపై ప్రత్యేకంగా దృష్టిపెట్టనున్నట్టు తెలిసింది. కేఆర్‌ఎంబీపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, తెలంగాణ ప్రయోజనాల పట్ల ఆ పార్టీ చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకపోయే విధంగా ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు.

ఈ ఐదు జిల్లాల్లోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్‌పర్సన్లు, డీసీసీబీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలను కూడా సమావేశానికి ఆహ్వానించారు. ఈ సమావేశంలోనే కేసీఆర్ ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు. ప్రధానంగా కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టులను అప్పగిస్తే తెలంగాణకు జరిగే నష్టాలను వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో హైదరాబాద్ నగరానికి తాగునీటికి, నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య తీర్చేందుకు ఇస్తున్న తాగునీటికి కూడా ఇబ్బంది అవుతుందని వివరించనున్నారు. ఈ నెల రెండో వారంలో నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతులను తరలించేలా పార్టీ నాయకులకు సూచనలు చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి తెలంగాణ భవన్‌కు వస్తున్న కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయి.

## దోపిడీకి పాల్పడ్డ కేసీఆర్

మంత్రి కోమటిరెడ్డి



నల్గొండ:జర్నలిస్ట్ వార్త

సూర్యాపేటలో తాగేందుకు నీళ్లు లేక ఇక్కడి ప్రజలు మూసీ నీళు తాగుతుంటే.. అవసరం లేకున్నా ఉత్తర తెలంగాణ కోసం గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు.జిల్లాలో భారాస రూ.300 కోట్లు ఖర్చుపెట్టి ఒక్క సీటు మాత్రమే గెలిచిందన్న ఆయన... తాము సూర్యాపేటలో ప్రచారం చేసి ఉంటే 7
0 వేల ఓట్లతో జగదీశ్ రెడ్డి ఓడిపోయేవారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.“ఎస్ఎల్‌బీసీపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదు. ఆయనకు ఎప్పుడూ ఎక్కడ దోచుకుందామా అనే ఆలోచనలే ఉంటాయి. యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగింది. కీలక శాఖలన్నీ తన వద్దే పెట్టుకొని భారాస అధినేత కేసీఆర్ దోపిడీకి పాల్పడ్డారు.

## ఆధార్- పాన్ లింక్..

ఫైన్‌తో కేంద్రానికి వచ్చిన ఆదాయం ఎంతంటే?



**దిల్లీజర్నలిస్ట్ వార్త**

నిర్ణీత గడువులోగా శాశ్వత సంఖ్య పాన్ కార్డుతో ఆధార్‌ను అనుసంధానంచేసుకోని వారికి కేంద్రం ?1,000 చొప్పున అపరాధ రుసుం విధిస్తున్న విషయం తెలిసిందే.ఈ ఫైన్ ద్వారా కేంద్రానికి ఇప్పటివరకు సమకూరిన ఆదాయం వివరాలను కేంద్ర ఆర్థికశాఖ సోమవారం వెల్లడించింది. గతేడాది జులై 1 నుంచి, 2024 జనవరి 31 వరకు రూ.601.97 కోట్లు వసూలుచేసినట్లు తెలిపింది.

ఆధార్- పాన్ అనుసంధానంపై లోక్‌సభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మాలరాయ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

అలాగే, పాన్‌తో అనుసంధానం కాని ఆధార్ కార్డుల సంఖ్య 2024 జనవరి 29 నాటికి దేశవ్యాప్తంగా 11.48 కోట్లు (మినహాయింపు వర్గాలు కాకుండా)గా ఉన్నట్లు పేర్కొన్నారు.

## వైకాపా ప్రభుత్వం యువతకు మోసం



**అమరావతి:జర్నలిస్ట్ వార్త**

మెగా డీఎస్సీ పేరుతో వైకాపా ప్రభుత్వం యువతను మోసం చేస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆరోపించారు. రాష్ట్రంలో 25వేల నుంచి 30వేల వరకు ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే..

కేవలం 6,100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం దారుణమన్నారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయానికి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ తమను మరోసారి మోసం చేసేందుకు వైకాపా ప్రభుత్వం యత్నిస్తోందని అభ్యర్థులు వివరిం చారు.అనంతరం నాగబాబు మాట్లాడుతూ.. “ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాదయాత్ర సమయంలో 23వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో తమ జీవితాలు మారిపోతాయని లక్షలాది మంది నిరుద్యోగులు వైకాపాకు ఓట్లు వేసి గెలిపించారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లు దాటుతున్నా ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయారు. రోజు రోజుకూ నిరుద్యోగుల్లో ఆగ్రహజ్వాలలు మిన్నంటుతున్నాయి.

డీఎస్సీ అభ్యర్థులకు మా పార్టీ అండగా ఉంటుంది. జనసేన-తెదేపా ప్రభుత్వంలో వీరికి తప్పకుండా న్యాయం చేస్తాం” అని వివరించారు.




## చైనాకు భారీ షాక్

విదేశీ గడ్డపై భారత్ ముందు పరువు పోగొట్టుకున్న డ్రాగన్ కంట్రీ!

## తెలంగాణ నుంచి పోటీ చేయండి

- సోనియాగాంధీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- ఢిల్లీలో సోనియాతో సీఎం, డిప్యూటీ సీఎం భేటీ
- రాష్ట్రంలో గ్యారెంటీల అమలుపై వివరణ
- 59 రోజుల్లో ఏడుసార్లు సీఎం హస్తిన పర్యటన
- సగటున 8 రోజులకోసారి ఢిల్లీకి టూర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 జర్నలిస్ట్ వార్త**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియాగాంధీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నుంచి పోటీ చేయాలని ఇప్పటికే పీసీసీ తీర్మానం చేసిన విషయాన్ని సోనియాగాంధీ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. దీంతో సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటానని సోనియాగాంధీ అన్నట్టు సీఎం తెలిపారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి రాంచీ (జార?ండ్) వెళ్లిన రేవంత్.. అక్కడ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. అటునుంచి సాయంత్రం ఢిల్లీకి చేరుకొని సోనియాగాంధీతో భేటీ అయ్యారు. ఈ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను సోనియాగాంధీకి సీఎం వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడాన్ని అమలుచేశామని వివరించారు. రూ.500కే వంటగ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బీసీ కుల గణన చేపట్టాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కువ సీట్లు సాధించాలని ప్రయత్నిస్తున్నామని, సీట్ల ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, కసరత్తు చేసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్టు వివరించారు.

## కాంగ్రెస్ తీరుతో దేశానికి ప్రమాదకరం

కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోంది.. మా హ్యాట్రిక్ ఖాయం: లోక్‌సభలో ప్రధాని మోదీ

- మేమెప్పుడు రాజకీయ వారసత్వాల్ని ప్రోత్సహించలేదే!
- విపక్షాలు ఇంకో పదేళ్లు అక్కడే ఉండాలనుకుంటున్నాయ్
- కాంగ్రెస్‌ను చూస్తే జాలేస్తోంది
- వందరోజుల్లో మరోసారి మా ప్రభుత్వమే
- ఎవరేమనుకున్నా హ్యాట్రిక్ ఖాయం..
- అబ్ కీ బార్ మోదీకి సర్కార్
- వెయ్యేళ్లపాటు గుర్తుండేలా మూడో టర్మ్ పాలన
- సంచలన నిర్ణయాలు తీసుకుంటాం మేం చేసిన అభివృద్ధి చేయాలంటే
- కాంగ్రెస్‌కు వందేళ్లు పట్టొచ్చేమో!
- దర్యాప్తు సంస్థల్ని రాజకీయావసరాలకు వాడుకుంది కాంగ్రెస్సే

**ఢిల్లీ, జర్నలిస్ట్ వార్త** లోక్‌సభ సాక్షిగా కాం?గ్రెస్‌ను, రాహుల్ గాంధీని టార్గెట్ చేసి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు దేశ ప్రధాని నరేంద్ర మోదీ. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు కాంగ్రెస్సే కారణమని.. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తూ కేవలం ఒక్కరి కోసమే ఆ పార్టీ పాకులాడుతోందని.. పదేళ్ల కకాలంలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారాయన.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. సభకు సెంగోల్ తీసుకొచ్చే కొత్త సాంప్రదాయాన్ని ప్రారంభించాం. పార్లమెంట్ ఔన్నత్యానికి సెంగోల్ జోడించాం. విపక్షాలు కూడా చాలా కాలం అదే స్థానంలో ఉంచాలని తీర్మానించుకున్నాయి. అందుకు సభకు నా ధన్యవాదాలు. బీజేపీ పై పోటీ చేయడానికి విపక్షాలు భయపడుతున్నాయి. కొంత మంది పోటీ చేసే స్థానాలు మార్చుకుంటున్నారు. ఈసారి కొందరు రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నారు. మీ ఆలోచనా తీరును దేశం గమనిస్తోంది. విపక్షాల ఈ దుస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణం.



.. పదేళ్లు విపక్షంలో ఉన్నా కాంగ్రెస్ తీరు మారలేదు. తోటి విపక్షాలను కాంగ్రెస్ ఎదగనివ్వడం లేదు. కాంగ్రెస్ నేతలు కొందరు కొత్త దుకాణాలు తెరుస్తున్నారు. కాంగ్రెస్ ఒకే ప్రొడెక్ట్ ను మాటిమాటికీ లాంచ్ చేస్తోంది. వారసత్వ రాజకీయాలతో దేశానికి చాలా నష్టం. అమిత్ షా, రాజ్ నాథ్, నేను వారసత్వ రాజకీయాలు చేయలేదు. అన్ని నిర్ణయాలు ఒకే కుటుంబం తీసుకోవడం కుటుంబ పాలన. నేతల పిల్లలు రాజకీయాల్లోకి రావడం తప్పుకాదు. కానీ వాళ్లే పార్టీని చేతుల్లోకి తీసుకోవడం మంచిది కాదు.

# ఉదయానంద-కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ను ప్రారంభించిన ఉదయానంద హాస్పిటల్స్

- సమగ్ర క్యాన్సర్ కేర్ సెంటర్ అత్యాధునిక సదుపాయాలతో క్యాన్సర్ రోగులకు నాణ్యమైన చికిత్సను అందించనుంది.

- 100 పడకల సామర్థ్యం కలిగిన ఈ క్యాన్సర్ కేంద్రం 'రోగి-కేంద్రీకృత విధానం'తో పనిచేస్తుంది




నంద్యాల: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ఉదయానంద హాస్పిటల్స్, తమ క్యాన్సర్ సెంటర్, ఉదయానంద – కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ను కార్కినోస్ హెల్త్కేర్తో కలిసి ప్రారంభించింది. రోగులకు నాణ్యమైన, సమగ్రమైన ఆంకాలజీ కేర్ సేవలను అందించడానికి ఒక సహకార కార్యక్రమంగా ఇది నిలవటం తో పాటుగా నంద్యాల నివాసితులకు పూర్తి ఆరోగ్య సంరక్షణను అందుబాటులో తీసుకురానుంది. ఈ ఇరు సంస్థల ముఖ్య ప్రతినిధులతో పాటు, స్థానిక రాజకీయ ప్రముఖులు కూడా ఈ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉదయానంద– కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ లో 100 పడకల సౌకర్యం కలిగి ఉండటం తో పాటుగా ఎలెక్టా హార్మొనీ మరియు దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రో లినాక్ మెషిన్ వంటి అధునాతన రేడియోథెరపీ పరికరాలను కలిగి ఉంది. ఈ క్యాన్సర్ సెంటర్ వైద్య, శస్త్రచికిత్స మరియు రేడియేషన్ ఆంకాలజీ విభాగాల్లో విస్తరించి ఉండటం తో పాటుగా పేషంట్ ఫస్ట్ విధానాన్ని ప్రోత్సహిస్తుంది మరియు ఖచ్చితమైన ఫలితాలను అందిస్తుంది. ఈ సందర్భంగా ఉదయానంద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ' కార్కినోస్తో కలిసి ఈ అర్థవంతమైన కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది. ఇది క్యాన్సర్కు సంబంధించి అధిక-నాణ్యత సేవలను అందించడం, రోగులకు శ్రద్ధ మరియు కరుణతో చికిత్స చేయడం లక్ష్యంగా పెట్టుకుంది..' అని అన్నారు. క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను గురించి కార్కినోస్ హెల్త్కేర్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ శ్రీమతి శ్రీప్రియా రావు మాట్లాడుతూ, 'నంద్యాలలో క్యాన్సర్ సెంటర్ ఉండటం వల్ల స్థానికులకు రోగనిర్ధారణ మరియు చికిత్సను వేగవంతం చేసే అవకాశం అందిస్తుంది. ఈ భాగస్వామ్యంతో, మేము ప్రబలంగా ఉన్న నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్ (%చీజణ%లు) కోసం సకాలంలో నివారణ, నియంత్రణ మరియు స్క్రీనింగ్ను సులభతరం చేయడం ద్వారా కమ్యూనిటీ అవగాహనను సృష్టిస్తాము..' అని అన్నారు.

# చండీగఢ్ మేయర్ ఎన్నికలు

## సుప్రీం కోర్టు సీరియస్



చండీగఢ్: చండీగఢ్లో మేయర్ ఎన్నికల వివాదంపై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని బీజేపీ కౌన్సిలర్ మనోజ్ సోంకర్ చేతిలో ఓటమి పాలైన ఆప్ కౌన్సిలర్ కుల్దీప్ ధరోర్ దాఖలు చేసిన పిటిషన్పై సుప్రీం కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. మేయర్ ఎన్నికలకు సంబంధించిన బాలెట్ పేపర్లు, ఒరిజినల్ రికార్డులు, వీడియో ఫుటేజీని పంజాబ్, హర్యానా కోర్టు రిజిస్ట్రార్కు అందజేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో రిటర్నింగ్ అధికారి బాలెట్ పేపర్లను తారుమారు చేశారని స్పష్టంగా తెలుస్తోంది? ఈ చర్యతో అతను ప్రజాస్వామ్యాన్ని హత్య చేయటానికి ప్రయత్నించారా? అని సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడానికి తాము అనుమతించమని సుప్రీం కోర్టు పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో చోటుచేసుకున్న అవకతవకలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటమేనని పేర్కొంది. ఇక.. ఫిబ్రవరి 7న జరగాల్సిన చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశాన్ని వాయిదా వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు తిరిగి ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.

చండీగఢ్ మున్సిపల్ కార్పొరేషన్ పోలింగ్లో మొత్తం 36 ఓట్లు ఉండగా.. బీజేపీ మేయర్ అభ్యర్థికి 16 ఓట్లు, ఆప్ అభ్యర్థికి 12 ఓట్లు వచ్చాయి. 8 మంది ఆప్-కాంగ్రెస్ సభ్యుల ఓట్లు చెల్లవని ప్రకటించారు. ఈ ఫలితాలపై ఆప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ మోసపూరితంగా ఈ ఎన్నికల్లో గెలిచిందని మండిపడింది.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలు



సూర్యాపేట : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. అనంతరం సూర్యాపేటలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిన్న మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడిన తీరు సరిగా లేదన్నారు. ఒక వీధి రౌడీలా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఇలాంటి భాష ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదన్నారు. రేవంత్ రెడ్డి ఏదైనా మాట్లాడేముందు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కేసీఆర్ వల్లే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఒక వేళ తెలంగాణ ఏర్పడకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రవర్తనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సరైన సమయంలో రేవంత్కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. నిన్న కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు.

# చైనాకు భారీ షాక్, విదేశీ గడ్డపై భారత్ ముందు పరువు పోగొట్టుకున్న డ్రాగన్ కంట్రీ!



భారత్-చైనా సరిహద్దుల్లో నెలకొన్న నాటి ఉద్రిక్త పరిస్థితుల నుంచి భారత్.. చైనాకు తగిన గుణపాఠం చెబుతూ వస్తోంది. ఇప్పటికే డ్రాగన్ కంట్రీ ఆర్థిక మూలాల్ని దెబ్బ కొట్టేలా యాప్స్పై నిషేధం, స్మార్ట్ఫోన్ కంపెనీలపై నిఘాతో పాటు, ఆదేశానికి తరలి వెళ్లే పెట్టుబడుల్ని తనవైపు తిప్పుకునేలా చేసుకుంది భారత్.

ఈ కార్యకలాపాలన్నీ సొంతం దేశం నుంచే చేస్తోంది. తాజాగా, విదేశీ గడ్డపై భారత్ తన ప్రతిభాపాటవాలతో చైనాను మరింత ఇరుకున పెట్టేలా అసామాన్య దేశంగా ఎదుగుతూ ప్రశంసలందుకుంటుంది. తాజాగా..

ప్రతి ఏడాది జర్మనీలో ప్రపంచంలో అతి పెద్ద ఇంటర్నేషనల్ టాయ్ ఫెయిర్ జరుగుతుంది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా జర్మనీలోని నురేమ్బెర్గ్లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు బొమ్మల ప్రదర్శన జరిగింది. ఈ టాయ్ ఫెయిర్కి ప్రపంచ వ్యాప్తంగా 65 దేశాలకు చెందిన ప్రతినిధులు, ఆయా బొమ్మల తయారీ సంస్థలు పాల్గొన్నాయి. తయారు చేసిన బొమ్మల్ని ప్రదర్శనకు ఉంచాయి.

ఈ బొమ్మల ప్రదర్శనకు భారత్, అమెరికా, యూరప్ దేశాలతో పాటు ప్రపంచంలోనే బొమ్మల తయారీలో అగ్రస్థానంలో ఉన్న చైనాకు చెందిన కంపెనీలు సైతం పాల్గొన్నాయి. అయితే, ఇక్కడే ప్రపంచ దేశాల ఎదుట చైనా పరువును భారత్ తీసేసింది. అన్నీ రంగాల్లో అగ్రగామిగా దూసుకెళ్తున్న భారత్ బొమ్మల తయారీ రంగంలో తమకు సాటిలేదని నిరూపించింది. ఆ బొమ్మల ప్రదర్శనలో పాల్గొన్న పదుల సంఖ్యలో దేశాలు అక్కడ ప్రదర్శనకు పెట్టే బొమ్మల్ని పరిశీలిస్తాయి. తమకు ఆ బొమ్మలు కావాలని భారీ మొత్తంలో కొనుగోలుకు పెట్టుబడులు పెడతాయి.

గతంలో బొమ్మల ప్రదర్శనలో చైనా బొమ్మలకు ఓ ప్రత్యేకత. అందుకే పలు దేశాలు చైనా బొమ్మలు తమకు కావాలని, ఆ బొమ్మల్ని కొనుగోలు చేయడం, లేదంటే బొమ్మల తయారీ కంపెనీలతో భాగస్వామ్యంలో టాయ్లను తయారు చేసేవి. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది.

అంతర్జాతీయ టాయ్ ఫెయిర్లో భారతీయ సంస్థలు అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాయి. దీంతో చైనాను కాదని భారత్ సంస్థలు తయారు చేసిన బొమ్మల్ని కొనుగోలు చేసేందుకు అమెరికా నుంచి యూరప్, ఆఫ్రికా వరకు అందరూ భారత్ తయారు చేసిన బొమ్మలు కావాలని భారీ మొత్తంలో ఆర్డర్లు పెట్టినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.

విచిత్రంగా వాటిల్లో చైనాలో స్థానికంగా బొమ్మల్ని అమ్మే సంస్థలు సైతం ఉండడం గమనార్హం. అవి సరిపోవన్నట్లు ఆరేళ్ల క్రితం భారత్కు తమకు అనువైన ప్రాంతం కాదని చైనాకు వెళ్లిన కంపెనీలు తిరిగి వెనక్కి వస్తున్నాయి.

# ధార్మిక సదస్సులో పలు కీలక తీర్మానాలు



తిరుమల: సోమవారం నిర్వహించిన ధార్మిక సదస్సు లో పలు కీలక తీర్మానాలు తీసుకున్నామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. గో సంరక్షణ, వేదశాస్త్రాల పరిరక్షణకు చర్యలు సహా 19 తీర్మానాలు చేసినట్లు స్పష్టం చేశారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో కొత్త ఆలయాల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. చిన్నారుల్లో భక్తిభావం పెంపొందించేందుకు తల్లులకు ధర్మబోధన శిక్షణ ఇవ్వాలని ధార్మిక సదస్సులో నిర్ణయం తీసుకున్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. యువతకు హిందూ ధర్మం తెలియజేయాలి.. పాఠశాల స్థాయిలో హిందూ ధర్మ ప్రచారం జరగాలని ధార్మిక సదస్సులో తీర్మానించారు. సప్తగిరులను జీవవైవిధ్య క్షేత్రంగా పరిరక్షించాలి.. 108క్షేత్రాలపై భక్తులకుఅవగాహన కల్పించాలని నిర్ణయించినట్లు భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ధార్మిక సంస్థలన్నీ టీటీడీతో కలిసి పనిచేస్తూ.. ప్రతి ఏటా ధార్మిక సదస్సులు జరగాలని తీర్మానించినట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు.

## మిగిలిన సెల్లార్లలో కూడా ఏఎస్ఐ సర్వే చేపట్టాలి



జ్ఞానవాపి కాంప్లెక్స్లో మిగిలిన సెల్లార్లను సర్వే చేసేందుకు ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (%ూూ×%)కి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హిందూ పిటిషనర్ వారణాసిలోని ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. కాంప్లెక్స్ మతపరమైన స్వభావాన్ని నిర్ధారించడానికి ఈ సెల్లార్లను సర్వే చేయడం చాలా కీలకమని పిటిషనర్ పేర్కొన్నారు.

ప్రవేశానికి అనుమతి లేని మిగిలిన సెల్లార్లలో సర్వే చేపట్టవలసిందిగా పిటిషనర్ ఏఎస్ఐని అభ్యర్థించారు. వీటితోపాటు జ్ఞానవాపి ఆవరణలో ఇటీవలి సర్వే సమయంలో దర్యాప్తు చేయని సెల్లార్ల సర్వేలను నిర్వహించాలని ఏఎస్ఐని కోరారు. ఏ సర్వే నిర్వహించినా నిర్మాణానికి నష్టం జరగకుండా చూడాలని పిటిషన్లో పేర్కొన్నారు.

కొన్ని ఇటుకలు, రాళ్లతో ఉన్న అడ్డంకుల కారణంగా ఏఎస్ఐ సర్వే కొన్నిసెల్లార్లలో పూర్తి కాలేదని పిటిషనర్ పేర్కొన్నారు. నిర్మాణానికి హాని కలిగించకుండా ఈ అడ్డంకులను సురక్షితంగా తొలగించడానికి అవసరమైన నైపుణ్యాలను ఏఎస్ఐ నిపుణులు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. అవసరమైతే ఈ అడ్డంకుల తొలగింపుపై ఏఎస్ఐ నివేదిక పొందాలని అభ్యర్థించారు.

జ్ఞానవాపి మసీదులో ఏఎస్ఐ సర్వేను పూర్తి చేసి నివేదికను కూడా బహిర్గతం చేసింది. మసీదు ప్రాంగణంలో భారీ హిందూ దేవాలయ ఆనవాళ్లు ఉన్నాయని ఏఎస్ఐ స్పష్టం చేసింది. హిందూ దేవాలయ చిహ్నాలు శంఖం, చక్రం సహా పలు ఆధారాలు లభించాయని స్పష్టం చేసింది. అయితే.. ఈ సర్వే తర్వాత జ్ఞానవాపి కాంప్లెక్స్ సెల్లార్లో పూజలు చేసుకోవడానికి హిందూ పక్షంవారికి అనుమతినిస్తూ వారణాసి కోర్టు తీర్పునిచ్చింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి..

### ఎప్పుడైనా కూలొచ్చు : శ్రీనివాస్ గౌడ్



మహబూబ్నగర్ : గత రెండు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనే బెటర్ అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. నారాయణ పేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఆసరా లబ్దిదారులు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్యహించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సర్కార్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి రేవంత్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మహబూబ్నగర్ ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు. రైతుబంధు, ఆసరా పెన్షన్లు సమయానికి పడ్డాయని దాంతో రైతులు, ఆసరా లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోతుందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

## కేసీఆర్పై అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఆగ్రహం..

### సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5 బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై సీఎం రేవంత్రెడ్డిచేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ భగ్గుమన్నది. 14 ఏండ్లు పోరాడి తెలంగాణను సాధించి పదేండ్ల పాలనలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్పై నోరుపారేసుకుంటే సహించబోమని హెచ్చరిస్తూ నిరసనలకు దిగింది. సోమవారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ జిల్లా, పట్టణ అధ్యక్షులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి గంభీరావుపేటలో న్యాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు నేతృత్వంలో కార్యకర్తలు ధర్నా చేశారు. 'రేవంత్రెడ్డి ఖబడ్దార్..ఇదేమీ రాజ్యం ఇదేమీ రాజ్యం..వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలతో హోరెత్తించారు. రోడ్డుపై దిష్టిబొమ్మలదహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సీఎం సీట్లో కూర్చున్నానే సోయిలేకుండా రేవంత్రెడ్డి ప్రతిపక్ష నేతలా దిగజారి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పాలన చేతగాక, గ్యారెంటీలను అమలు చేసే దమ్ములేక కేసీఆర్పై ఇష్టమొచ్చినట్లు మొరుగుతున్నాడని ధ్వజమెత్తారు.

# తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే

- ఆలేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

- హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఆలేరు, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్లో సోమవారం ఆలేరు నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనా, కృంగి పోవాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ రణరంగంలో గెలుపోటములు సహజమన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ చేసిన పనులు కళ్ళముందే కనపడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన హామీలు అమలు చేయడం వీలు కానీ ఆరు గ్యారెంటీ పథకాలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినవి 420 పథకాల హామీలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మీద నిలబడేవారైతే 100 రోజుల్లో ప్రవేశపెట్టిన హామీలు అమలు చేసి ఓటు అడగాలన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక తొలి సంతకం రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. రైతుబరోసా కింద 15000 రూపాయల రైతు బంధు ఇస్తామన్న హామీ ఇంకా అమలు కాలేదన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, మన ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే ప్రాజెక్టులను అప్పగించి, సంతకం పెట్టిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిందని వివరించారు. ముఖ్యమంత్రికి ఆలోచన లేక, అర్థం కాక ఆగమాగమై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి నీటి సమస్యలను తీసుకొస్తున్నాడని చెప్పారు. ప్రాజెక్టులకు బోర్డు అప్పగిస్తే ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లకు సాగునీరు, తాగునీ టికి సమస్య వస్తుందని సూచిం చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడు తున్నారో ఇప్పు డూ అలాగే మాట్లా డుతు న్నారని విమర్శిం చారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో భువనగిరి ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకోవాలని అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడాలంటే ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించా ల్సిన అవసరం ఉందన్నారు. తెలం గాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడేది ఒక్క బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. ఎంపీ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పరిస్థితుల ప్రభావం అనుసరిస్తూ ప్రతీ కార్యకర్త పట్టుదలతో పనిచేయాలన్నారు. అనంతరం ప్రమాద వశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు 2 లక్షల ప్రమాద భీమా చెక్కులను పంపిణీ చేశారు.




ఈ సమావేశంలో నల్గొండ జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

- జిల్లా డీసీఇబీ సెక్రెటరీ గారె కృష్ణమూర్తి



రాయపర్తి, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా డీసీఇబీ సెక్రెటరీ గారె కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండలంలోని మైలారం కాంప్లెక్స్ పరిధిలోని జడ్పిహెచ్ఎస్ మైలారం పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షా సమయంలో, పరీక్షా పత్రాన్ని క్షుణ్ణంగా చదవాలని సూచించారు. సాధ్యమైనంత వరకు అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలని కోరారు. రాసే విధానంలో పేపర్ వెలివేషన్ చేసే వారికి అర్థమయ్యే విధంగా రాయాలని సూచించారు. వారి వెంట ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఝాన్సిరెడ్డి



రాయపర్తి, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి తల్లి అనంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, హామ్య నాయక్, గోవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమారెడ్డి, డాక్టర్ యాదగిరి, తుమ్మ భూపాల్ రెడ్డి, ఉల్లెంగల యాదగిరి, ఉల్లేంగల నర్సయ్య, గబ్బేట బాబు, ఎండి గౌస్ ఖాన్, ముఖ్య నాయకులు తదితరులున్నారు పాల్గొన్నారు.

## రేవంత్.. మాటలు జాగ్రత్త

హైదరాబాద్, ఫిబ్రవరి 5: సీఎం రేవంత్.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత గ్యాదరి బాలమల్లు హెచ్చరించారు. 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన కేసీఆర్‌పై సీఎం హోదాలో ఉన్న వ్యక్తి పరుషపదజాలంతో మాట్లాడితే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తెలంగాణలోని ప్రతి రంగంపైనా కేసీఆర్‌కు పట్టు ఉన్నదని, దానిలో భాగంగానే నీటిపారుదల ప్రాజెక్టులను చేపట్టారని చెప్పారు.

## ఆక్రమణకు గురైన అసైన్డ్ భూమికి విముక్తి కల్పించాలి

- నాయకుడు ఎడవెల్లి సోము

పాలకుర్తి, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): పాలకుర్తి నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన అసైన్డ్ భూములను పరిరక్షించాలని సోమవారం అసైన్డ్ భూముల సంరక్షణ సమితి నాయకులు ఎడవెల్లి సోము తహశీల్దార్ వెంకటేశం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని 566, 620 సర్వే నంబర్లలోని సుమారు 4 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్లు తెలిపారు. అట్టి భూమిని ఓ అగ్ర వర్ణానికి చెందిన వ్యక్తి సంవత్సరాల కాలం పాటు స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపించారు. చుట్టు పక్కల గ్రామాలలో అనేక మంది దళితులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన దళితుల అభివృద్ధి కోసం అసైన్డ్ భూములను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే అన్నారు. దళిత వర్గాలు వ్యవసాయం చేసుకొని సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలని ఆనాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా దళితులందరికీ అసైన్డ్



భూములను పంపిణీ చేశారు. పాలకుర్తి నియోజకవర్గంతో పాటు అనేక గ్రామాలలో దళితులకు ఇచ్చిన భూ ములు దాదాపు అగ్రవర్ణాల చేతిలో బం ధీగా మారాయని తెలిపారు. దళితుల పేదరికాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అగ్రవర్ణాల పెత్తందా రులు భూములను ఆక్రమించు కున్నా రని అన్నారు. దళితులు ఉపయోగిం చుకోవా ల్సిన భూములు ఇతర సామాజిక వర్గాల వారి చేతిలో ఉన్నాయని తెలిసినా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏం చేయలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. పెత్తందార్లను ఎదిరించలేక భూములు కోల్పోయిన బాధితులు అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా ఆ సర్వే నెంబర్లోని భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ, ఎస్సీ హాస్టల్ వంటి భవన నిర్మాణాలకు కేటాయించాలని కోరారు. లేనియెడల దళిత, బహుజన ప్రజా సంఘాల మద్దతు కూడగట్టుకుని అట్టి భూమిలో గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోవాలని వినతి ద్వారా పేర్కొన్నారు. వారి వెంట బొమ్మెర గ్రామ మాజీ సర్పంచ్ నాగభూషణం ఉన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో చట్టసభల్లో బిసిల వాటా సాధించాలి

- సాయిని నరేందర్ పిలుపు

పాలకుర్తి, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): నిరంకుశ పాలనపై వీరోచిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో చట్టసభల్లో బిసిల వాటా సాధించాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నేతలతో కొంత సమయం పాటు ముచ్చటించారు. బీసీల వాటా సాధించుకోవడం కోసం తలపెట్టదలచిన పాదయాత్ర విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో మేము ఎంత మంది ఉన్నామో అంత వాటా కావాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. బిసిలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కలిగి అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో వాటాతోనే సాధ్యమవుతుందని అన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు చట్టసభల్లో వాటా ద్వారానే సకల సామాజిక రంగాల్లో న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధి ప్రణాళికలు రచించే చట్టసభల్లో వాటా లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. చట్టసభల్లో బిసిల వాటా సాధించడం కోసం చేపట్టనున్న మహా



పాదయాత్ర మహబూబ్ నగర్ జిల్లా బహుజన వీరుడు పండుగ సాయన్న వద్ద ప్రారంభమై,, బహుజన ఉద్యమం సాగించిన నల్లగొండ జిల్లా బెల్లి లలితక్క, మారోజు వీరన్న, వరంగల్ జిల్లా దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న లాంటి అమరవీరుల స్ఫూర్తితో చట్టసభల్లో బిసిల వాటా సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి వైస్ చైర్మన్ వెలుగు వనిత మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలు అత్యధికంగా దోపిడీకి, అవమానానికి గురవుతున్నట్లు తెలిపారు. బీసీలకు లేని, ఎస్సీ, ఎస్టీలు, ఆధిపత్య వర్గాలకు రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. మహిళ బిల్లులో బిసిల వాటా పెట్టాలని, ఐక్య ఉద్యమాల ద్వారా మహిళా బిల్లులో బిసి వాటా సాధిస్తామని తెలిపారు. గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, బహుజన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపక అద్యక్షులు గుమ్మడిరాజుల సాంబయ్య, భూమా రంగయ్య, బొమ్మగాని మానస భాస్కర్ లు సన్నాహక యాత్ర బృందానికి స్వాగతం పలికి ఆతిథ్యం ఇచ్చి పాదయాత్రకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఓబిసి వైస్ చైర్మన్ పటేల్ వనజ, హిందూ బిసి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు, నాయకులు చాపర్థి కుమార్ గాడ్గే, ఏటిగడ్డ అరుణక్క, సూరారపు రమారెడ్డి, బత్తుల రామనర్సయ్య, కొంగర నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, కె విజయకుమార్, పర్వత సతీష్ కుమార్, డాక్టర్ పరికిపండ్ల అశోక్, కమ్మగాని వెంకటేశ్వర్లు, పొలాస సోమన్న, సంగి వెంకన్న, చిట్యాల సమ్మయ్య, మోత్కుపల్లి విజయ్, బొట్టు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు గట్టమ్మ దేవతను దర్శించుకున్న వరంగల్ సీపీ



ములుగు, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకుంటున్న సందర్భంగా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సభ్యులతో గట్టమ్మ దేవతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గట్టమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కుటుంబ సభ్యులకు ములుగు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ పుష్పాగుచ్ఛం అందజేసి, ఘనంగా స్వాగతం పలికారు. వారి వెంట పలువురు పోలీస్ అధికారులు ఉన్నారు.

## జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

- పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క




ములుగు, ఫిబ్రవరి 5(జర్నలిస్ట్ వార్త): తాడ్వాయి మండలం మేడారం సమీపంలోని హరితా హొటల్లో సమ్మక్క సారలమ్మ 2024 మేడారం జాతరపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, మంత్రి అనసూయ సీతక్క పాల్గొన్నారు. సమీక్షలో వారితో పాటు ఆర్టీసి ఎండి సజ్జనార్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, జిల్లా ఉన్నతాధికారులు ఆర్టీసి అధికారులు పాల్గొని జాతరకు అవసరమయ్యే బస్సులు, బస్ షెల్టర్లు తదితర అంశాలపై చర్చించారు.

## సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- జిల్లా నిర్మాణ బాధ్యుడు పనస ప్రసాద్.




రాయపర్తి, ఫిబ్రవరి,(జర్నలిస్ట్ వార్త): పేద ప్రజల హక్కుల సాధనకై అనేక మార్గాల్లో కృషి చేసిన సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జిల్లా నిర్మాణ బాధ్యులు పనస ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గాజు యాకయ్య, సహాయ కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, బండి ఉప్పలయ్య, బొల్ల యాకయ్యా, ఉంగ్రాతి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బల పరీక్షలో నెగ్గిన అధికార పార్టీ



హైదరాబాద్ , కొద్ది రోజులుగా జార?ండ్‌లో కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెర పడింది. కొత్త ప్రభుత్వం తన బలాన్ని నిరూపించుకుంది. కొద్దిసేపటి కిందటే శాసనసభలో జరిగిన బల పరీక్షలో నెగ్గింది.ముఖ్యమంత్రి చంపై సోరెన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి భారతీయ జనత పార్టీ చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు.ఇటీవలే జార?ండ్ ముఖ్యమంత్రిగా చంపై సోరెన్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆయనతో పాటు మిత్రపక్షం రాష్ట్రీయ జనతాదళ్‌కు చెందిన సత్యానంద్ భోక్తా, కాంగ్రెస్ సభ్యుడు ఆలంగిర్ ఆలం.. మరికొందరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు.81 అసెంబ్లీ స్థానాలు ఉన్న జార?ండ్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 41 మంది సభ్యుల బలం అవసరమౌతుంది. జేఎంఎం-30, కాంగ్రెస్-16, రాష్ట్రీయ జనతాళ్‌కు చెందిన ఒక సభ్యుడు.. అధికార కూటమికి మద్దతు ఇస్తోన్నారు. 47 మంది సభ్యుల బలంతో చంపై సోరెన్.. ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. 25 సభ్యుల బలం ఉన్న భారతీయ జనతా పార్టీ.. ప్రతిపక్షంలో కొనసాగుతోంది.ఈ 47 మంది శాసనసభ్యులను విజయవంతంగా కాపాడుకోగలిగింది అధికార కూటమి. దీనికోసం హైదరాబాద్ కేంద్రబిందువుగా రాసిర్టా పాలిటిక్స్‌ను నడిపించింది. జేఎంఎం సంకీర్ణ కూటమి, కాంగ్రెస్‌కు చెందిన సుమారు 40 మందికి పైగా ఎమ్మెల్యేలు నాలుగైదు రోజులుగా హైదరాబాద్ శివార్లల్లోని రిసార్టుల్లో గడిపారు.ఈ ఉదయం రాంచీకి తరలి వెళ్లారు. అసెంబ్లీలో బల నిరూపణలో పాల్గొన్నారు. ఈడీ కస్టడీలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సైతం అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. బల పరీక్ష సందర్భంగా ఓ సభ్యుడిగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వానికి అనుకూలంగా నిలిచారు.
చంపై సోరెన్ ప్రభుత్వానికి మొత్తం 47 మంది సభ్యులు మద్దతు తెలిపారు. వారంతా అనుకూలంగా ఓటు వేశారు. 26 మంది ప్రతిపక్ష పార్టీల సభ్యులు వ్యతిరేకంగా నిలిచారు. ఇందులో 25 మంది బీజేపీ సభ్యులు కాగా.. ఒకరు- ఆ పార్టీ మిత్రపక్షం ఆల్ జార?ండ్ స్టూడెంట్స్ యూనియన్‌కు చెందిన సభ్యుడు.

## ఎన్నికల ప్రచారంలో చిన్నారులను ఎత్తుకున్నారో..

### ఆ పార్టీలకు ఈసీ హెచ్చరిక




2024: దేశంలో ఎన్నికల సందడి నెలకొంది. రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొనాల్సి ఉంది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నాయి.మే చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది.ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి అన్ని పార్టీలు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ.. ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుం టోన్నాయి.ఈ పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ కొత్త మార్గదర్శకులను విడుదల చేసింది. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వినియోగించుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరికలను జారీ చేసింది. మైనర్ బాలురు/బాలికలతో ఎన్నికల ప్రచారం చేసే రాజకీయ పార్టీలు గానీ, వాటి తరఫున పోటీ చేసే అభ్యర్థులపై గానీ కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపింది.
ర్యాలీలు, బహిరంగ సభలు, రోడ్ షో, ఇంటింటికీ తిరగడం, తమకు అనుకూలంగా నినాదాలు చేయడం, పోస్టర్లు, పామ్ ప్లేట్లను పంచడం.. వంటి ప్రచారాలు లేదా దానికి సంబంధించిన కార్యక్రమాల్లో చిన్న పిల్లలను దూరంగా ఉంచాలని ఈసీ అన్ని రాజకీయ పార్టీలు/అభ్యర్థులకు సూచించింది.
తమ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులు పిల్లలను ఎత్తుకోవడం, తమ వాహనాల్లో తిప్పడాన్ని కూడా నిషేధించినట్లు ఈసీ తెలిపింది. అలా చేయడం మార్గదర్శకాల ఉల్లంఘన కిందికి వస్తుంది. ఒక రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి అనుకూలంగా పాటలు/పద్యాలు పాడటం, డాన్స్ చేయడం, అనుకూలంగా మాట్లాడటం వంటివీ.. ప్రచారం కిందికే వస్తాయి.
బాల కార్మికుల నిషేధ సవరణ చట్టం – 2016 కిందికి.. ఆయా చర్యలన్నీ శిక్షార్హమైనవని ఈసీ వివరించింది. దీన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యతను జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ ఆఫీసర్లకు అప్పగించింది. దీన్ని ఉల్లంఘించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలను తీసుకుంటామని తెలిపింది. ఈ మేరకు ఈసీ జాయింట్ డైరెక్టర్ అనూజ్ చందక్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆ నోటీసులో ఎఫ్ఐఆర్ ప్రస్తావనే లేదు..

దిల్లీ: తమ ఎమ్మెల్యేలను భాజపా ప్రలోభాలకు గురిచేస్తోందంటూ చేసిన ఆరోపణలపై దిల్లీ క్రైం బ్రాంచి పోలీసులు ఇచ్చిన నోటీసులో ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని ఆప్ జాతీయ కన్వీనర్, సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.ఇలాంటి నాటకాల వల్ల దేశం అభివృద్ధి చెందలేదన్నారు. దిల్లీ పోలీస్ అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా ఆడుతున్నారని.. ఇది వారికెంతో అవమానకరమన్నారు. దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ఆ అధికారులను చూస్తుంటే జాలేస్తుంది. మహిళలకు రక్షణ కల్పించి, నేరాల్ని నియంత్రించాలన్న ఆదర్శంతో యువ అధికారులు పోలీసుశాఖలో చేరారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ప్రాణాలకు రక్షణ ఏదీ

- తాసిల్దార్ రమణయ్య హత్య దారుణం
- రాష్ట్రంలో వైసిపి అక్రమాలకు బలవుతున్న ఉద్యోగులు
- ఉద్యోగులకు టిడిపి అండగా ఉంటుందన్న లోకేశ్
- హత్యను తీవ్రంగా ఖండించిన అచ్చన్నాయుడు

అమరావతి,ఫిబ్రవరి5 అమరావతి: వైసీపీ నేతల అవినీతి, అక్రమాలు, వేధింపులతో ప్రభుత్వ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నుంచీ సాగిస్తున్న అవినీతి, అరాచక పాలనకు వందలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు బలయ్యారన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన అమరావతి
లో మీడియాతో మాట్లాడుతూ ఇవన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలేనని ఆరోపించారు. అధికారం కోసం సొంత బాబాయ్‌ని బలిచ్చిన జగన్ గ్యాంగ్ తమ దోపిడీకి సహకరించని ప్రభుత్వ ఉద్యోగుల అడ్డు తొలగించుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ నేతల అవినీతికి ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు బలి కావాలని ప్రశ్నించారు. ఉద్యోగులారా ఆత్మహత్యలొద్దని.. ఆత్మస్థైర్యంతో ఉండాలని, నరహంతక వైసీపీ పాలనను అంతమొందిద్దాం రావాలంటూ లోకేష్ పిలుపిచ్చారు. జగన్ ఐదేళ్ల పాలనలో వందలాది మంది ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయారని, ఈ వారంలో ముగ్గురు బలయ్యారని నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఫ్యాక్షన్ సైన్యాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని, మీకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని భరోసా ఇచ్చారు. విశాఖ జిల్లాలో వైసీపీ భూ అక్రమాలకు సహకరించలేదని వైసీపీ నేతలే తహసీల్దార్ సనపల రమణయ్యను అత్యంత దారుణంగా దాడి చేసి హత్య చేశారని.. జగన్ పాలనలో ప్రభుత్వ అధికారుల ప్రాణాలకు రక్షణలేదని తేలిపోయిందన్నారు. బాపట్ల జిల్లా చావలి గ్రామ ఆర్బీకేలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న బి.పూజిత ఆత్మహత్యకు కారణం.. వైసీపీ నేతలు ఎరువులు ఎత్తికెళ్లిపోవడమేనని, బంగారు భవిష్యత్తు ఉన్న ఒక యువతిని వైసీపీ నాయకులే బలిగొన్నారన్నారు. విజయనగరం జిల్లా, రాజాంలో పంచాయతీరాజ్ శాఖలో కాంట్రాక్ట్ బేసిక్‌పై పనిచేస్తున్న జేఈ వల్లూరు రామకృష్ణని మాయచేసి వైసీపీ నేతలు సిమెంటు ఎత్తుకెళ్లారన్నారు. ఉన్నతాధికారులు సిమెంటు లెక్కలు చెప్పమంటూ ఒత్తిళ్లు తెచ్చారు. అయితే దిక్కున్నచోట చెప్పుకోమని వైసీపీ నేతలు బెదిరించడంతో రామకృష్ణ పంచాయతీరాజ్ కార్యాలయంలోనే ఉరివేసుకుని తనువు చాలించారన్నారు. ఇది వైసీపీ నేతలు చేసిన హత్య కాదా అని లోకేష్ ప్రశ్నించారు. ఇదిలావుంటే సీఎం జగన్‌కు తన ఆర్థిక భద్రతపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని శాంతి భద్రతలపై లేకపోవటం సిగ్గుచేటని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. విశాఖ జిల్లాలో తహసీల్దార్ రమణయ్య హత్య దుర్మార్గమని అన్నారు. మండల మేజిస్ట్రేట్‌ను ఇంటికి వెళ్లి హత్య చేశారంటే రాష్ట్రంలో ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రలో గతంలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి లేదన్నారు. వైకాపా వచ్చాక రాష్ట్రమంతా రాజారెడ్డి రాజ్యాంగం, పులివెందుల పంచాగం అమలవుతోందని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదు ప్రాణాలకూ రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇంతటి నేరాలు జరుగుతుంటే రాష్ట్ర హోంమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. హోంమంత్రి ఎవరో వైకాపా ఎమ్మెల్యేల్లో సగం మందికి తెలియదన్నారు. తహసీల్దార్ రమణయ్య



హత్యపై వెంటనే విచారణ చేపట్టి దోషుల్ని కఠినంగా శిక్షించాలని అచ్చెన్న డిమాండ్ చేశారు. రమణయ్య హత్యను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు బొప్పరాజు, చేబ్రోలు కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. హత్యకు కారకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అధిక భూ వివాదాలు ఉన్న మండలాల తహసీల్దార్లకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ కల్పించాలన్నారు. విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగిపై దాడులకు సంబంధించి దోషులపై చర్యలు తీసుకోవడానికి కఠినమైన చట్టం తీసుకురావాలన్నారు. తహసీల్దార్ దారుణ హత్యకు నిరసనగా ఇవాళ 26 జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

# ప్రజలు అసహ్యించుకుంటున్నారు..

### ఇది శాంపిల్ మాత్రమే.. రేవంత్ రెడ్డిపై హరీష్ రావు ఆగ్రహం..



నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌ను ఏపీ ఆక్రమిస్తుంటే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి. కేసీఆర్ చేతగానితనం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.అయితేకాకుండా ప్రాజెక్టులపై బీఆర్ఎస్ అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ రావాలని సీఎం సవాల్ చేశారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.. మాజీ మంత్రి హరీష్ రావు.. తాము ఎన్ని గంటల చర్చకైనా తాము సిద్ధమని రేవంత్‌రెడ్డి పక్కాగా ప్రిపేర్ అయి రావాలని సూచించారు. అయితే, తాము తప్పు చేస్తే.. రెండు నెలలుగా మీరేం చేస్తున్నారంటూ హరీశ్ ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. సీఎం రేవంత్ భాష అభ్యంతరకరంగా ఉందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌పై నీచమైన భాష మాట్లాడటం దారుణమన్నారు. కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలు చేశారని.. సీఎం రేవంత్ ధోరణి చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారంటూ విమర్శించారు. ప్రాజెక్ట్‌ను అప్పగించేది లేదని ప్రభుత్వం అంటోంది.. కానీ ప్రాజెక్ట్‌లను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ.. ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ హరీష్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌లు అప్పగించడం నిజం కాకపోతే.. ఎందుకు ఖండించలేదంటూ ప్రశ్నించారు.

కేఆర్ఎంబీ మీటింగ్‌లో ప్రాజెక్టులు అప్పగించడానికి అంగీకరించారని.. అందుకే వివాదం మొదలైందంటూ హరీష్ రావు వివరించారు. జనవరి 17న ఢిల్లీలో జరిగిన మీటింగ్‌లో ప్రాజెక్టుల అప్పగింతకు ఆమోదం తెలిపారని.. మినిట్స్‌లో అది స్పష్టంగా ఉందని.. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదన్నారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు రెండు రాష్ట్రాల ఈఎన్సీలు చెప్పారని.. కేసీఆర్ ఉన్నంత వరకు ప్రాజెక్టులు అప్పగించలేదని.. కాంగ్రెస్ వచ్చాకే ప్రాజెక్టులు కేంద్రం చేతిలో పెట్టిందంటూ విమర్శించారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాన్ని నడపాలని అనుకుంటున్నారన్నారని.. ఇది శాంపిల్ మాత్రమే అని అసెంబ్లీలో పూర్తి వివరాలు చెబుతామంటూ హరీష్ రావు పేర్కొన్నారు.

# ఏపీలో పొత్తుల రాజకీయం మారుతోంది.



ఏపీలో పొత్తుల రాజకీయం మారుతోంది. టీడీపీ,జనసేన పొత్తుతో ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించాయి. సీట్ల పంపకం పైన రెండు పార్టీల అధ్యక్షులు ఒక నిర్ణయానికి వచ్చారు.జనసేనకు 25-27 సీట్ల వరకు కేటాయించేలా చంద్రబాబు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీని పైన మాజీ ఎంపీ హరి రామజోగయ్య మండిపడ్డా రు. చంద్రబాబును సీఎం చేయటం కోసం జగన్ ను దించాలనుకుం టున్నారా అని ప్రశ్నించారు. సీట్ల ఖరారు పైన కీలక వ్యాఖ్యలు చేసారు.ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల షేరింగ్ కీలక అంశంగా మారుతోంది. జనసేనాని పవన్ 35 సీట్లు కోరారని తెలుస్తోంది. ఈ మేరకు జాబితాతో సహా చర్చల్లో ప్రతిపాదించారని సమాచారం. కానీ, చంద్రబాబు నుంచి 25 -27 సీట్ల వరకు మాత్రమే అంగీకారం వచ్చిందని చెబుతున్నారు. ఇప్పుడు జనసేనకు 40 సీట్లు తగ్గితే ఓట్ల బదిలీ పైన ప్రభావం పడుతుందనే చర్చ అంతర్గతంగా జనసేన వర్గాల్లో జరుగుతోంది. ఇప్పుడు ఇదే సీట్ల అంశం పైన చేగొండి హరి రామ జోగయ్య జనసేనాని పవన్ కు బహిరంగ లేఖ రాసారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. జగన్ ను దించాలంటే చంద్రబాబును సీఎం చేయటం కోసమా అంటూ జోగయ్య ప్రశ్నించారు .చంద్రబాబుకు అధికారం కోసం కాపులు పవన్ వెంట నడవటం లేదని పేర్కొన్నారు. దామాపా ప్రకారం జనసేనకు 40-60 సీట్లు ఇవ్వాలని..అప్పుడే ఓట్ల బదిలీ జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. చంద్రబాబును సీఎం పదవి రెండున్నారేళ్లు పవన్ కు ఇస్తామని ప్రకటన చేయాలని జోగయ్య డిమాండ్ చేసారు. రావాల్సిన నిష్పత్తిలో సీట్లు రాకపోతే జరిగే నష్టానికి పవన్ సమాధానం చెప్పాల్సి ఉంటుందని జోగయ్య కీలక వ్యాఖ్యలు చేసారు.

జనసేనకు ఇచ్చే సీట్ల విషయం పైన ఈ నెల 8న మరోసారి చంద్రబాబు, పవన్ మధ్య మరోసారి చర్చలు జరగనున్నాయి. జనసేన కు పవన్ కోరిన సీట్లు ఇచ్చేందుకు చంద్రబాబు సిద్దంగా లేరని చెబుతున్నారు. దీంతో, సీట్ల పైన తుది నిర్ణయం ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది.

# మాజీ ప్రధాని అయినా.. జైల్లో పని చేయాల్సిందే..!

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆయనకు పలు కేసుల్లో ఏళ్లకొద్దీ శిక్షలు పడుతున్నాయి.మాజీ ప్రధాని కావడంతో హై ప్రొఫైల్ హోదా కల్పించారు. అయినా సరే.. ఆయన జైల్లో పనులు చేయాల్సి ఉంటుందని అంతర్జాతీయ వార్తా కథనాల్లో వెల్లడైంది.అధికారిక రహస్యపత్రాల దుర్వినియోగం కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్, ఆయన సన్నిహితుడు, విదేశాంగ శాఖ మాజీ మంత్రి షా మహమ్మద్ ఖురేషీకి పదేళ్ల జైలు శిక్ష పడింది. వారిద్దరూ ప్రస్తుతం రావల్పిండిలోని అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉన్న అడియాలా జైల్లో ఉన్నారు. వారికి హై ప్రొఫైల్ హోదా ఉండటంతో మిగతా ఖైదీల నుంచి విడిగా ఉంచుతారు. జైలు మాన్యువల్ ప్రకారం.. వారికి రెండు జతల యూనిఫాం కూడా ఇచ్చారు. అయితే మిగతా కేసుల్లో ఇమ్రాన్‌పై విచారణ జరుగుతుండటంతో.. ప్రస్తుతం ఆయన యూనిఫాం ధరించాల్సిన అవసరం లేదు.

## చంద్రబాబు హెలిప్యాడ్ వద్ద మోగిన బాంబు బజర్..

### తవ్వి చూస్తే తేలింది ఇదే



ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలి రా పేరుతో ఎద్దుఎత్తున బహిరంగ సభలు నిర్వహిస్తూ.. అధికార వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.ఈ సభల్లో సీఎం జగన్ అవినీతిని ప్రజాముఖంగా ఎండగడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఏలూరు జిల్లా చింతలపూడిలో ఏర్పాటు చేసిన రా.. కదలిరా సభకు చంద్రబాబు హాజరుకానున్నారు.ఈ సభ ప్రాంగణంలో తనిఖీలు చేస్తుండగా.. చంద్రబాబు దిగేందుకు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద బాంబ్ బజర్ మోగడం కలకలం రేపింది. దీంతో అప్రమత్తమైన బాంబ్ స్క్వాడ్ టీం విస్తృత తనిఖీలు చేశారు. బజర్ మోగిన తవ్వి చూడగా అందులో నుండి ఒక రాడ్ బయటపడింది. ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలియడంతో ఇక్కసారిగా అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా చంద్రబాబు చేపడుతున్న రా.. కదలి రా సభలకు అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతో అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.

## వైసీపీ ఎమ్మెల్యే రాజీనామా ప్రకటన వాయిదా ! కారణమిదేనా ?



ఏపీలో వైసీపీ ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే ఒకరు ఇవాళ రాజీనామా ప్రకటనకు సిద్ధమయ్యారు. ఆయన అనుచరులతో భేటీ అయి ఈ ప్రకటన చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు ప్రెస్ మీట్ కూడా ఏర్పాటు చేశారు. చివరి నిమిషంలో ఏమైందో ఏమో కానీ ప్రెస్ మీట్ పెట్టినా రాజీనామా ప్రకటన తప్ప మిగతా అన్నీ చెప్పారు. దీంతో అసలేం జరిగిందన్న చర్చ ఇప్పుడు అందరిలోనూ జరుగుతోంది.వైసీపీలో అతి కొద్ది కమ్మ సామాజిక ఎమ్మెల్యేల్లో ఒకరైన మైలవరం నేత వసంత కృష్ణప్రసాద్ కొంతకాలంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తిగా ఉన్నారు. తన సామాజిక వర్గానికే చెందిన చంద్రబాబు, లోకేష్ లపై విమర్శలు చేయమని అధిష్టానం పలుమార్లు సూచించినా ఆయన అలా చేయలేదు. దీంతో వసంతను పార్టీ అనుమానించడం మొదలుపెట్టింది. కానీ తాను విమర్శలకు వ్యతిరేకమని చెప్తే తనను అనుమానించడం ఏంటని అవమానంగా భావించిన వసంత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు.కానీ చివరి నిమిషంలో ఆ ప్రకటన వాయిదా వేసుకుని మిగతా విమర్శలన్నీ యథాతథంగా చేసేశారు. ప్రజలకు సేవ చేయలేనప్పుడు తానెందుకు ఎమ్మెల్యేగా ఉండాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా ఉండీ ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నామని తెలిపారు. వైసీపీ అధిష్టానికి కక్షసాధింపులు వద్దు, వైఎస్ లా పాలించాలంటూ హితవు పలికారు. చంద్రబాబు, లోకేష్ ను తిట్టని నిన్ను ఎలా నమ్మాలని స్వయంగా జగనే ప్రశ్నించారన్నారు. విపక్ష నేతల్ని తిట్టని వాళ్లకు టికెట్లు ఇవ్వనని చెప్పేశారన్నారు.కానీ తాను మాత్రం హుందాగానే రాజకీయం చేస్తానని వసంత కృష్ణప్రసాద్ తేల్చిచెప్పేశారు. మనసు గాయపడినప్పుడు నిలువెత్తు బంగారం ఇస్తామన్నా ఉండలేం అన్నారు. అయితే పెద్దిరెడ్డి కాల్ చేసి తొందర పడొద్దని చెప్పారని వసంత వెల్లడించారు. రాజకీయాలు వదిలేసి వ్యాపారాలు చేసుకుందామని అనుకున్నానని, కానీ శ్రేయోభిలాషులు రాజకీయాల్లోనే ఉండమంటున్నారన్నారు. దీంతో తాను త్వరలో దీనిపై క్లారిటీ ఇస్తానన్నారు.

మంగళవారం
6 ఫిబ్రవరి 2024
జర్నలిస్ట్ వార్త తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102



# 14ఏళ్ల వయసులో ఆ సంఘటన ఎదురైంది..

సినీ ఇండస్ట్రీలో చాలా మంది ఎన్నో కష్టాలు అనుభవించి వాటి ఎదుర్కొని ఇప్పుడు స్టార్స్ గా రాణిస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్ తనకు ఎదురైన చేదు అనుయభావాల గురించి మాట్లాడింది.

బాలీవుడ్‌లో భూమి పెడ్నేకర్ మంచి క్రేజ్ ను సొంతం చేసుకుంది. ఆచితూచి లు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న భూమి పెడ్నేకర్ తనకు జరిగిన ఓ సంఘటనను గుర్తుచేసుకుంది. చిన్నతనంలో తనను వేధించారని భూమి పెడ్నేకర్ తెలిపింది. ఈ ఘటన తనపై ఇంకా ప్రభావం చూపుతోందని భూమి తెలిపింది.

భూమి పెడ్నేకర్ నటించిన భక్షక్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ప్రమోషన్స్ లో భాగంగా భూమి ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ఆ రోజు నాకు ఇంకా గుర్తుంది. అప్పుడు బాంద్రాలో ఒక జాతర జరిగింది. అప్పుడు నేను చాలా చిన్నదాన్ని. అప్పుడు నా వయసు 14 ఏళ్లు. నేను మా కుటుంబంతో కలిసి ఈ జాతరకు వెళ్లాను. నేను అప్పుడు నడుస్తున్నాను. అప్పుడు ఎవరో నా వీపు మీద నొక్కుతున్నారు. గట్టిగా నన్ను హత్తుకున్నాడు. అప్పుడు నాకు ఏమి జరుగుతుందో నాకు తెలుసు. వెనక్కి తిరిగి చూసేసరికి అక్కడ ఎవరూ లేరు అని తెలిపింది భూమి.ఇది నాకు జరిగినప్పుడు, నేను ఎవరికీ ఏమీ చెప్పలేదు. ఎందుకంటే ఆ సమయంలో నేను చాలా షాక్ అయ్యాను. అప్పుడు నాకు సరిగ్గా ఏమి జరిగిందో నాకు తెలియదు. కానీ అప్పుడు నన్ను తాకిన స్పర్శ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఎందుకంటే మీ శరీరం అలాంటి వాటిని ఎప్పటికీ మరచిపోదు. అలాంటివి జరిగినప్పుడు మీ జీవితం ప్రభావితమవుతుంది. భక్షక్ ఫిబ్రవరి 9న విడుదల కానుంది. ఈ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సంఘటన ఒక యదార్థ కథ ఆధారంగా రూపొందించబడింది. ఈ కి ముళ్ల ముల్లు. ఈ లో భూమి మహిళా రిపోర్టర్‌గా నటిస్తోంది.

## 'యానిమల్' చూశాక ఆ హీరో 40 నిమిషాలు ఫోన్‌లో మాట్లాడాడు

రణ్‌బీర్ కపూర్ – సందీప్ వంగా కాంబినేషన్‌లో వచ్చిన 'యానిమల్' భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై పలువురు ప్రముఖులు వారి అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు.

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ 'యానిమల్'పై తన స్పందనను సందీప్‌కు ఫోన్ చేసి చెప్పారట. 'ఈ చిత్రానికి రణ్‌వీర్ సింగ్ ఇచ్చిన రివ్యూను నేను మర్చిపోలేను. దాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. 'యానిమల్' చూశాక నాకు ఫోన్ చేసి 40 నిమిషాలు మాట్లాడాడు. ఆ తర్వాత ఓ సుదీర్ఘ మెసేజ్ పెట్టాడు. దాన్ని నాలుగు సార్లు చదువుకున్నా. చాలా ఆనందం వేసింది. సినిమా గురించి చాలా విషయాలు రాశాడు. ఇందులో ఇన్ని విశేషాలున్నాయా అని నేనే ఆశ్చర్యపోయాను' అని చెప్పారు.



# తెలుగు ప్రేక్షకుల్ని రజనీకాంత్ లైట్ తీసుకుంటున్నాడా?

ఈ వారం థియేటర్లలో నాలుగు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. వాటిలో సూపర్‌స్టార్ రజనీకాంత్ మూవీ కూడా ఒకటుంది. ఏంటి నిజమా? అని మీరు అనొచ్చు. కానీ అదే నిజం.'లాల్ సలామ్' పేరుతో తీసిన ఈ చిత్రాన్ని సంక్రాంతికే విడుదల చేయాలనుకున్నారు. కానీ ఏమైందో ఏమో వాయిదా వేశారు. ఇప్పుడు థియేటర్లలో తీసుకొస్తున్నా సరే ఒక్కడూ పట్టించుకోవట్లేదు. పేరుకే సూపర్‌స్టార్ గానీ అసలు ఇలాంటి పరిస్థితి ఎందుకొచ్చింది?

రజనీకాంత్ అంటే తెలుగులోనూ క్రేజ్ ఉంది. కానీ అదంతా ఒకప్పుడు. రొటీన్ రొట్టకొట్టుడు సినిమాల వల్ల మన ప్రేక్షకులు ఈయ?న్ని లైట్ తీసుకోవడం మొదలుపెట్టారు. సరిగ్గా అలాంటి టైంలోనే.. అంటే గతేడాది 'జైలర్' రిలీజైంది. విడుదలకు ముందు దీనిపై ఎవరికీ పెద్దగా ఇంట్రెస్ట్ లేదు. కానీ ఒక్క పాట, హీరోకి ఇచ్చిన ఎలివేషన్స్ పుణ్యామా అని మూవీ హిట్ అయిపోయింది. రజనీ కమ్ బ్యాక్ అని హడావుడి చేశారు. ఇక్కడివరకు బాగానే ఉంది.ఇప్పుడు అదే రజనీ నుంచి 'జైలర్' లాంటి హిట్ తర్వాత మరో సినిమా వస్తుంటే అసలు హైప్ అనేదే ఎక్కడా కనిపించట్లేదు. ఈ చిత్రంలో రజనీకాంత్‌ది గెస్ట్ రోల్ అయినప్పటికీ.. దీన్ని ఈయన మూవీగానే చూస్తారు. కానీ ఎందుకో అది జరగట్లేదు. రజనీ కూతురు ఐశ్వర్య.. ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేసింది. కానీ ఈ సినిమా అనేది ఒకటి థియేటర్లలోకి వస్తోందనేది కూడా చాలామందికి ఇప్పటికీ తెలియదు. తమిళనాడులో ఆడియో లాంచ్ పేరిట ఓ ఈవెంట్ నిర్వహించారు కానీ తెలుగులో కనీస ప్రమోషన్స్ చేయట్లేదు. ఇదంతా చూస్తుంటే రజనీకాంత్.. తెలుగు ప్రేక్షకుల్ని లైట్ తీసుకుంటున్నారా? లేదంటే ఈ సినిమా మీద నమ్మకం లేదా అనే డౌట్ వస్తోంది. అందువల్లనే తెలుగులో కనీస పబ్లిసిటీ చేయట్లేదా అని జనాలు మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. రజనీకాంత్ సినిమాకు ఇలాంటి దారుణమైన పరిస్థితి రావడం ఏంటా అనిపిస్తోంది.



# 'కల్కి 2898 ఏడీ'లో ప్రభాస్ ఎంట్రీ..

### బీజీఎంపై సంతోశ్ నారాయణన్ ఆసక్తికర వ్యాఖ్యలు!

అగ్ర హీరో సినిమాలపై వారి అభిమానులతోపాటు ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నమోదవుతాయి. ఆయా చిత్రాల అప్‌డేట్స్ నెట్టింట వైరల్‌గా మారతాయి.'కల్కి 2898 ఏడీ' ఈ కోవకే చెందుతుంది. ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. ఈ కాంబినేషన్‌లో సినిమా ప్రకటన వెలువడటమే ఆలస్యం అందరిలోను అమితాసక్తి నెలకొంది. తర్వాత వచ్చిన అప్‌డేట్స్ అదుర్స్ అనిపించాయి. ఇప్పుడు ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్‌పై చర్చ జరుగుతోంది. ఎందుకంటే..?ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ ఈ సినిమాపై స్పందించారని, ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ గురించి తమతో ప్రత్యేకంగా మాట్లాడారని ఓ వెబ్‌సైట్ పేర్కొంది.

"ఈ సినిమాలోని ప్రభాస్ పరిచయ సన్నివేశ నేపథ్య సంగీతం మరింత బాగుండాలనే ఉద్దేశంతో మరోసారి దానిపై వర్క్ చేస్తున్నా. అది స్పెషల్‌గా ఉండబోతోంది. మాస్ అనిపిస్తుంది" అని చెప్పినట్లు సదరు పోర్టల్ వ్యాఖ్యానించింది. ఇవే కామెంట్స్‌ను పలువురు అభిమానులు ఇమేజ్‌పై రాసి షేర్ చేయడంతో అందరి దృష్టి నెలకొంది. 'వావ్', 'సూపర్' అంటూ కొందరు కామెంట్లు పెడుతున్నారు.ఈ సినిమా కోసం వినియోగించే వస్తువులను స్క్రాప్ నుంచి తయారుచేస్తున్నారు. దాంతో, ఇంజినీరింగ్ వర్క్‌కే అధిక సమయం వెచ్చించాల్సి వస్తోందని దర్శకుడు ఓ సందర్భంలో తెలిపారు. ఈ సినిమాలో కొత్త ప్రభాస్‌ను చూస్తారంటూ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపారు.

# 'బంగార్రాజు' హీరోయిన్ క్రేజీ పోజు.. పెళ్లికి ముందు కృతి చిల్ మోడ్!



చీరలో మరింత క్యూట్‌గా సురేఖావాణి కూతురు సుప్రీత

షార్ట్ డ్రెస్‌లో అందాలు ఒలకబోస్తున్న యాంకర్ దీపిక పిల్లి

కశ్మీర్‌లో చిల్ అవుతున్న హీరోయిన్ ఆకాంక్ష సింగ్

బీచ్ ఒడ్డున బికినీలో కేక పుట్టిస్తున్న కృతి కర్బందా

మత్తెక్కించేలా ఒయ్యారంగా కూర్చుని పోజిచ్చిన మడోన్నా

బ్యాక్ పోజులతో మెంటలెక్కిస్తున్న హీరోయిన్ దక్షా నగర్కర్

విచిత్రమైన ఔట్‌ఫిట్‌తో కనిపించిన

సోనాల్ చౌహాన్

ఉల్లిపొర లాంటి చీరలో నాభి అందాలతో మాళవిక మోహన్